News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :225 | ఖమ్మం | శనివారం, సెప్టెంబర్ 19, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఆర్టీసీలో ఎన్నికల నగారా



- గుర్తింపు సంఘాల ఎలక్షన్ షెడ్యూల్ విడుదల
- ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత టీజీఎస్ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది
- ఈనెల 21 నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండగా అక్టోబర్ 9న ఎన్నికలు, అక్టోబర్ 17న ఫలితాలు విడుదల కానున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో (టీజీఎస్ఆర్టీసీ) మరోసారి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు రంగం సిద్ధమైంది. కార్మికులు ఎనిమిదేళ్లుగా ఈ ఎన్నికల కోసం ఎదురుచూస్తుండగా ఎట్టకేలకు షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు కార్మిక శాఖ జాయింట్ డైరెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 21 నుంచే ఎన్నికల ప్రక్రియ

వివరాలు 2లో..



## జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్
- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన నిందితులు
- వారిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్న అధికారులు

## మాకు మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించండి

- కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం వెంట మంత్రులు పొంగులేటి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు
- తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు సీఎం కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు
- తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్?సింగ్?కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్? యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే. తెలంగాణలోని 11.56 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎం గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2 లక్షలు మంజూరు అయ్యాయి. మిగిలిన 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై

వివరాలు 2లో..

## 22ఏ భూముల సమస్యలకు చెక్!

- హైలెవల్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- 22ఏ భూములతో పాటు పలు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఈ మేరకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్‌కుమార్ నేతృత్వంలో హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది.
- జీవో నంబర్118 కింద అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ



## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ





## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ



## ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.




## దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురు

- ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు
- ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు
- ఈ విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తప్పుపట్టింది
- అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు రద్దు చేసింది.

# తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం

- సాగునీటి కంటే తాగునీటికి తొలి ప్రాధాన్యం
- తాగునీటికి తొలి ప్రాధాన్యమిస్తున్నామని ప్రభుత్వం స్పష్టీకరణ
- ఎల్‌నినోపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ
- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



హైదరాబాద్

రాష్ట్రంపై ఎల్‌నినో తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని తెలిపారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టంచేశారు. ఇలాంటి కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఎల్?నినోపై ప్రభుత్వం అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి, దేశ వ్యవసాయ రంగానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలపై ఎల్?నినో ప్రభావం ఉందని చెప్పారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఏ పంటలు వేస్తే బాగుంటుందో రైతులకు ముందుగానే తెలియజేశా మన్నారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో గతేడాది

వివరాలు 2లో..



## పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

# 22ఏ భూముల సమస్యలకు చెక్!



22ఏ నిషేధిత భూములతోపాటు ఇతర భూసంబంధిత సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక అడుగేసింది. ఈ మేరకు ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్? కుమార్?ను ఛైర్మన్‌గా నియమించింది. న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్?గాంధీ హనుమంతులను సభ్యులుగా ఉండనున్నారు. దీంతోపాటు 118 జీవో బాధితులకు ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎల్బీనగర్‌లో 9,700 ప్లాట్ల రెగ్యులరైజేషన్?కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

**వారికి రేపటి నుంచి పట్టాల పంపిణీ**

భూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన 12 అంశాల కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా ముందుకెళ్తోంది. దీంతో ఇతర భూసంబంధిత సమస్యలనూ వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీని ప్రకారం ఎల్బీనగర్‌లో జీవో నంబర్118 కింద అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం వల్ల ఆయా కాలనీల్లో నివసిస్తున్న 9,700కు పైగా కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ శనివారం నుంచే ప్రారంభమవుతుందని తెలిపింది. ఈ రెగ్యులరైజేషన్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

"ముఖ్యమంత్రి రేవంత్?ండ్డి ప్రకటించిన 12 అంశాల కార్యాచరణను 30 రోజుల్లో పరిష్కరించే దిశగా ముందుకెళు_న్నాం. ఇందులో భాగంగా ఇవాళ మెమో జారీ చేశాం. 22ఏ కారణంగా ఎవరైతో ఇబ్బంది పడుతున్నారో, ఏ జీవో వల్ల రెగ్యులరైజేషన్ ఇతరత్రా పెండింగ్?లో ఉన్నాయో వాటిని పరిష్కరిస్తున్నాం. 22ఏలో భాగంగా కొన్ని పనులు ఇప్పటికే కార్యరూపం దాల్చాయి. అందులో జీవో నంబర్ 118 కింద ఎల్బీనగర్లో 9,792 మంది ప్లాట్లు రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్కడి భూములకు సంబంధించి ఆ భూ యజమానులకు రేపటి నుంచే పట్టాల పంపిణీ చేయనున్నాం"

**సింగరేణి ఇళ్ల స్థలాలపై రేపే జీవో విడుదల**

సింగరేణి కాలనీ పరిధి ప్రాంతానికి సంబంధించిన భూ సమస్యలను కూడా పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు అక్కడ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ మేరకు తగిన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల మంత్రి శ్రీధర్?బాబుతో ఇవాళ చర్చలు జరిపి, రేపే జీవోను విడుదల చేస్తామని ప్రకటించారు.

అదే సమయంలో సెక్షన్ 22ఏ కారణంగా హెచ్?ఎండీఏ, జీహెచ్ఎంసీ లేదా డీటీసీపీ వంటి సంబంధిత అధికారుల ద్వారా ఆమోదం పొందినప్పటికీ రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన లేఅవుట్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా ఈ లేఅవుట్ల రెగ్యులరైజేషన్? ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శాసనసభ వేదికగా వెల్లడించారు.

# ఆర్టీసీలో ఎన్నికల నగారా




-మొదటిపేజీ తరువాయి

ప్రారంభం కానుంది. అక్టోబర్ 9న ఎన్నికలు జరుగుతాయని, అక్టోబర్ 26న తుది ఓటరు జాబితాను అన్ని జిల్లాల్లో విడుదల చేయనున్నట్లు నోటిఫికేషన్?లో పేర్కొన్నారు. చివరగా అక్టోబర్ 17న ఫలితాలు వెల్లడిస్తామని అధికారులు ప్రకటించారు. కాగా ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి.

ఆర్టీసీలో అనేక కార్మిక యూనియన్లు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన వాటిని మాత్రమే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు పొందిన యూనియన్లు రీజియన్, రాష్ట్ర స్థాయిల్లో పనిచేస్తాయి. ఈ రెండింటి ఎన్నికలకు కూడా వేర్వేరు బ్యాలెట్ పత్రాలను ఉపయోగిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, కరవు భత్యం(డీఏ), సర్వీస్ నిబంధనలు, తదితర అంశాలపై సంస్థ యాజమాన్యం సర్కారుతో చర్చలు జరిపే చట్టపరమైన హక్కు ఈ గుర్తింపు సంఘాలకే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు కుదుర్చుకోవడంలో కూడా గుర్తింపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయి. రీజియన్?లో పనిచేసే అధికారి స్థాయి మినహాయించి మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరూ ఓటు వేయడానికి అర్హులు.

**ప్రచారం ప్రారంభించిన సంఘాలు**

వాస్తవానికి ఈ ఎన్నికలు 2018లోనే జరగాల్సి ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం వీటిని నిర్వహించలేదు. అయితే ఈసారి దాదాపు 48 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలను పురస్కరించుకుని ఇప్పటికే పలు కార్మిక సంఘాలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కార్మికుల సమస్యలు, వేతన సవరణ, ఉద్యోగ భద్రత వంటి అంశాలే ప్రధాన ఎజెండాగా మారాయి. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కార్మిక శాఖ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.

**ఆర్టీసీ సంఘాల ఎన్నికల పూర్తి షెడ్యూల్ ఇదే**

సెప్టెంబర్ 18: ఎన్నికల షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 21: ఎన్నికల్లో పోటీ చేయడానికి సంఘాల సమ్మతి

సెప్టెంబర్ 22: యూనియన్లకు ఓటర్ ?లిస్ట్ అందించడంతో పాటు అభ్యంతరాల స్వీకరణ ప్రారంభం

సెప్టెంబర్ 24: ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు దాఖలు చేసే అవకాశం

సెప్టెంబర్ 25: సంఘాలకు తుది ఓటర్ల జాబితా అందజేత

సెప్టెంబర్ 26: యూనియన్లకు ఎన్నికల గుర్తుల కేటాయింపు, రిటర్నింగ్ అధికారికి తుది ఓటర్ల జాబితా అప్పగింత

సెప్టెంబర్ 29: యూనియన్లకు నమూనా బ్యాలెట్ పత్రాల సమర్పణ

అక్టోబర్ 09: ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్

అక్టోబర్ 14, 15: పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్

అక్టోబర్ 17: ఫలితాల వెల్లడి

# దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురు



దానం నాగేందర్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఫిరాయింపుల కేసులో దానంపై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్? ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేయడం చట్టవిరుద్ధమని హైకోర్టు తేల్చిచెప్పింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన నాటి నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడని స్పష్టం చేసింది.

ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. స్పీకర్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును రద్దు చేసి అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటీషన్లపై హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది. ఇద్దరి పిటీషన్లపై హైకోర్టులో ఆగష్టు 21వ తేదీన వాదనలు ముగిశాయి. సెప్టెంబర్ 16వ తేదీన ఉత్తర్వులు వెలువరించాల్సి ఉన్నప్పటికీ తీర్పు కాపీలు సిద్ధం కాకపోవడంతో సీజే ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు సుదీర్ఘ విచారణ నిర్వహించింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ టికెట్ పై లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో ఉన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం దానంపై అనర్హతా వేటు వేయాలని వాదించారు.

**దానంపై అనర్హత వేటు వేసిన హైకోర్టు**

స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకపోతే నేరుగా జోక్యం చేసుకొని ఎమ్మెల్యేపై వేటు వేసే అధికారం హైకోర్టుకు ఉందని వాదనలు వినిపించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని గతంలో సుప్రీంకోర్టు కూడా పేర్కొందని వాదించారు. దానం నాగేందర్ బీఆర్ఎస్?కు రాజీనామా చేయకపోయినా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడంతోనే సహజంగా సభ్యత్వం పోయినట్లేనని ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాది వాదించారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేసి పార్టీ మారినప్పటి నుంచి ఆయనకు శాసనసభ నుంచి అందిన జీతభత్యాలను తిరిగి చెల్లించేలా ఆదేశించాలని వాదించారు.

దానంపై స్పీకర్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రిబ్యునల్ ఎలాంటి చర్యలు చేపట్టకుండా మార్చి 11వ తేదీన జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాని కోరారు. దానం ఇప్పటికీ బీఆర్ఎస్?లోనే ఉన్నారని శాసనసభలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని దానం కలిశారని వాదించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఫోటోలను చూసి.. అపోహతోనే పిటీషన్లు దాఖలు చేశారని దానం తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసి ఉత్తర్వులు వెలువరించింది. దానంపై అనర్హతా వేటు వేస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

**హైకోర్టు తీర్పుపై స్పందించిన దానం నాగేందర్**

హైకోర్టు తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని తెలిపారు. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని ఆయన వివరించారు. ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే పోరాడతామన్నారు. ఎన్నికల్లో పోరాడటం తనకు కొత్త కాదని దానం వివరించారు. పోరాటాలు చేసి ఈ స్థాయికి వచ్చినవాడినని తెలిపారు.

**మిగిలిన 8 మందిపైనా అనర్హతవేటు పడేవరకు పోరాటం**

దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. సత్యమేవ జయతే అంటూ ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో ట్వీట్ చేశారు. పార్టీ ఫిరాయించిన మిగితా వారికీ ఇదే పరిస్థితి పడుతుందన్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ పార్టీకి విజయం లభించిందన్నారు. అమ్ముడుపోతే అనర్హత తప్పదని తాము గతంలోనే చెప్పామన్న కౌశిక్ రెడ్డి, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ అని పేర్కొన్నారు. మిగిలిన 8 మందిపైనా అనర్హత వేటు పడేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉపఎన్నికలో బీఆర్ఎస్? పార్టీ జెండా ఎగరవేస్తుందని కౌశిక్?రెడ్డి తెలిపారు. అధికారం ఉందని విర్రవీగితే ఎదురుదెబ్బలు తప్పవని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో.. చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

## 'మాకు మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించండి'

-మొదటిపేజీ తరువాయి

కేంద్రమంత్రికి వివరించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్‌నినో నేపథ్యంలో తాగు నీరు, విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం ఇవ్వాలని కోరారు.

**తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం**

దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు తెలంగాణలో సన్నబియ్యాన్ని విజయవంతంగా పంపిణీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్?ను రైతులకు అందించి ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 250 ఎకరాల్లో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించేందుకు సహకారం అందించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు.

**హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం**

హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం జరుగుతండటంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్‌కు వచ్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కృష్ణా బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణే ఎక్కువ నీటిని వినియోగించుకుందని మంత్రి ఉత్తమ్ స్పష్టంచేశారు.


**సాగునీటి కంటే తాగునీటికి తొలి ప్రాధాన్యం**

ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా సాగునీటి కంటే తాగునీటికి ప్రభుత్వం తొలిప్రాధాన్యమిస్తోందని మంత్రి సీతక్క వెల్లడించారు. తాగునీటి అవసరాలు తీరాకే సాగుకు నీటిని విడిచిపెడుతున్నామన్నారు. అందుబాటులో ఉన్న 34 జలాశయాల్లో ఉన్న నీటిని తాగునీటి కోసం జాగ్రత్తగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఎల్?నినో ప్రభావం ఎక్కువగా ఉన్న తెలంగాణను కేంద్రం ఆదుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలు పక్కనబెట్టి, రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. కరవు నివారణకు చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ప్రతిదానికి ఎల్‌నినో పేరు అని చెప్పి తప్పించుకునేందుకు చూస్తోందని ఆక్షేపించారు.

**కేంద్రం చొరవ తీసుకోవాలి**

గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు దుబారా చేయకుండా మిగతా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే, ఇప్పటికే తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని మంత్రి ఉత్తమ్ స్పష్టంచేశారు. రాజకీయాలకు పోకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ రిపేర్లు చేస్తున్నామన్న మంత్రి, వచ్చే వర్షాకాలం నాటికి వాటిని అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. తుమ్మిడిహెట్టి నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించేలా కేంద్రం చొరవ తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కోరారు.

## ఎరక్కపోయి... ఇరుక్కుపోయిన గులాబీ




**హైదరాబాద్ :** రాజకీయాల్లో ప్రత్యర్థిని ఇరుకున పెట్టేందుకు వేసే ప్రతి వ్యూహం ఆచితూచి ఉండాలి. ఏమాత్రం గురి తప్పినా లేదా మన రికార్డుల్లోనే లోపాలున్నా.. అది కాస్తా రివర్స్ అయి స్వయంకృతాపరాధంగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి పరిస్థితి అచ్చం చెట్టు కొట్టి నెత్తిన వేసుకున్నట్లే తయారైంది. రిజిస్ట్రేషన్ల శాఖలో నిషేధిత జాబితా అంశాన్ని పట్టుకుని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల ఆస్తులు ప్రమాదంలో పడ్డాయంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం భావించింది. దాదాపు కోటి ఎకరాలకు పైగా భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని తీవ్రస్థాయి ప్రచారం చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టాలని చూసింది.ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని వేసిన ఎత్తుగడ చివరకు తమ మెడకే చుట్టుకున్నట్లయింది గులాబీ పార్టీ పరిస్థితి. సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్ల శాఖలో సెక్షన్ 22ఏ కింద నమోదైన కొన్ని భూముల సమస్యను పట్టుకుని, కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ప్రజావ్యతిరేకతను మూటగట్టాలని బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నం చేసింది. ప్రభుత్వం ప్రజల ఆస్తులను లాక్కుంటోందంటూ క్షేత్రస్థాయిలో భయాందోళనలు సృష్టించేందుకు పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకొచ్చాయి. అయితే, ప్రభుత్వం ఎదురుదాడి చేయకుండా అత్యంత వేగంగా స్పందించడంతో బీఆర్ఎస్ వేసిన తొలి అడుగులోనే పట్టు తప్పింది.సాంకేతిక లోపం వల్ల కొద్దిమంది రైతులు, భూయజమానులకు మాత్రమే ఈ ఇబ్బంది ఎదురైందని గుర్తించిన రేవంత్ రెడ్డి సర్కార్, ఏమాత్రం మొండిపట్టుకు పోకుండా బహిరంగంగా వివరణ ఇచ్చింది. సంబంధిత శాఖ మంత్రి ప్రజలకు అసౌకర్యం కలిగినందుకు చింతిస్తూ, రికార్డులను వెంటనే సరిచేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రోజుల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కావడంతో రైతులు, సామాన్యుల్లో ఆందోళన సద్దుమణిగింది. దీంతో ప్రభుత్వాన్ని కార్నర్ చేయాలన్న ప్రధాన ప్రతిపక్షం వ్యూహం ప్రజల్లో పెద్దగా పనిచేయకుండా పోయింది.సమస్య పరిష్కారమైనా బీఆర్ఎస్ నాయకులు అదే అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో, కాంగ్రెస్ నాయకత్వం రక్షణాత్మక ధోరణి వీడి తీవ్ర ఎదురుదాడికి దిగింది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమల్లోకి తెచ్చిన ధరణి పోర్టల్ వెనుక జరిగిన అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు, కొందరు పెద్దలకు అనుకూలంగా జరిగిన మార్పుల చిట్టాను ప్రభుత్వం బయటపెట్టడం ప్రారంభించింది. ధరణి రూపకల్పన, నిర్వహణలో ఉన్న లొసుగులను రేవంత్ రెడ్డి వరుస ఆధారాలతో ప్రజల ముందుంచడంతో రాజకీయ విమర్శల దిశ ఒక్కసారిగా మారిపోయింది.ఈ పరిణామాల క్రమంలోనే కేసీఆర్ కుటుంబానికి చెందిన వ్యవసాయ క్షేత్రాలు, స్థిరాస్తుల విస్తరణ, వాటి రికార్డుల సమోదుపై ప్రభుత్వం తీవ్రస్థాయి ఆరోపణలు గుప్పించింది. అధికారంలో ఉన్న సమయంలో ఆస్తుల సమీకరణ ఎలా జరిగింది, ధరణి నిబంధనలు వీరికి ఎలా అనుకూలంగా మారాయనే అంశాలపై లెక్కలు బయటకు తీయడంతో వ్యవహారం వ్యక్తిగత ఆస్తుల వివాదంగా మారింది. దీంతో ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో సామాన్యుల 22ఏ భూముల కంటే కేసీఆర్ కుటుంబ భూములు, ఫామ్‌హౌస్‌లు, వాటి చట్టబద్ధతపైనే విస్తృత చర్చ మొదలైంది. ప్రజా సమస్యలపై పోరాడి మైలేజ్ పొందాలనుకున్న బీఆర్ఎస్, అంతిమంగా తమ సొంత రికార్డులపైనే ప్రశ్నలు లేవనెత్తే పరిస్థితి తెచ్చుకుంది. కాంగ్రెస్ సర్కార్‌ను ఇరుకున పెడతామనుకున్న ప్రయత్నం కాస్తా, గత పదేళ్ల నిర్ణయాలు మరియు అధినేత ఆస్తులపై ప్రజాక్షేత్రంలో విచారణ తరహా చర్చకు దారితీసింది. రాజకీయంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచబోయి, తామే చెట్టు కొట్టి మీద వేసుకున్న చందంగా బీఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది.

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి పితృవియోగం

- బీరం లక్ష్మారెడ్డి అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన నేతలు
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన
- మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల హాజరు





**సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి మృతి చెందడంతో కొల్లాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. బీరం లక్ష్మారెడ్డి అంతిమయాత్రలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. బీరం లక్ష్మారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. తమతో సన్నిహితంగా ఉన్న కుటుంబంలో జరిగిన ఈ విషాదం పట్ల పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

"ఆప్తుడిని కోల్పోవడం తీరని లోటు"

బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ తీరని లోటు. ఈ విషాద సమయంలో బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ పరామర్శకు వచ్చిన నాయకులు తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ అంతిమ యాత్రలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కొల్లాపూర్‌లో విషాద వాతావరణం నెలకొంది. బీరం లక్ష్మారెడ్డి భౌతికకాయాన్ని చివరి సారిగా దర్శించుకున్న నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అంతిమక్రియల్లో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

## వ్యవసాయ పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు -- ఇద్దరిపై కేసు నమోదు

- రూ.38.50 లక్షల విలువ గల, 385 గంజాయి మొక్కలు స్వాధీనం
- గంజాయి పండించిన, సేవించిన, వ్యాపారం చేసిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు.
- గంజాయి పండించిన రైతులకు ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.
- గంజాయి పై సమాచారం అందించిన వారికి నగదు బహుమతి, రివార్డులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :**జిల్లా వ్యాప్తంగా గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొటంలొద్ది గ్రామ శివారులో వ్యవసాయ పొలాల్లో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 385 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు.

వివరాలలో గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పొట్టం లొద్ది గ్రామంలో రూ 38.50 లక్షల విలువ చేసే 385 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించారు.

మొదటి ఘటనలో పొటంలొద్ది గ్రామానికి చెందిన మెస్రం గంగారాం పటేల్ వ్యవసాయ పొలంలో తనిఖీలు నిర్వహించగా 315 గంజాయి మొక్కలు గుర్తించారు. వ్యవసాయ విస్తరణ అధికారి పరిశీలించి అవి గంజాయి మొక్కలేనని నిర్ధారించగా, వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మొక్కల విలువ సుమారు రూ.31.50 లక్షలు.

అదే సమయంలో మరో వ్యవసాయ పొలంలో మెస్రం నాగు గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించి తనిఖీలు చేపట్టగా 70 గంజాయి మొక్కలు లభించాయి. వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.7 లక్షలు అంచనా వేశారు.రెండు ఘటనల్లోనూ నిందితులు సంఘటనా స్థలంలో లభించకపోవడంతో పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై చీణూా చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**నిందితులు:**

1. మెస్రం గంగారాం పటేల్ -- పొటంలొద్ది గ్రామం.
2. మెస్రం నాగు -- పొటంలొద్ది గ్రామం.

ఈ దాడుల్లో ఆదిలాబాద్ రూరల్ జ× రహీం పాషా, ూ× వి. విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అదేవిధంగా గంజాయి వ్యాపారం చేసిన, రవాణా చేసిన, సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత గంజాయి అలవాటుతో వ్యసనానికి గురైన వారికి తల్లిదండ్రులు జిల్లా పోలీసు యంత్రాంగానికి తెలియజేసినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

గంజాయి జీవితాలను నాశనం చేస్తుంది అని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొంటూ గంజాయికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడుతున్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 250 ఎకరాలకు సంబంధించిన వ్యవసాయ భూములలో గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గంజాయి పై సమాచారం అందించిన వారికి నగదు బహుమతిని అందించి అభినందించడం జరుగుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ రహీం పాషా, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసిసి కార్యదర్శి సచిన్ సవంత్‌కు ఘన స్వాగతం పలికిన ఆడే గజేందర్



**సికె.న్యూస్. అదిలాబాద్** ఆదిలాబాద్‌లో =ఱూ=ూ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంఆదిలాబాద్: =ఱూ=ూ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ఎఐసిసి కార్యదర్శి సచిన్ సవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎఐసిసి కార్యదర్శి సచిన్ సవంత్‌కు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, =ఱూ=ూ జిల్లా అధ్యక్షుడు ఆడే గజేందర్ ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు

## భగవాన్ దాస్ కాలనీలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమం.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18,** భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న అరుణాచలం శ్రీ శ్రీ శ్రీ లలితా పరమేశ్వరి సహిత ద్వాదశ జ్యోతిర్లింగ అష్టాదశ శక్తి పీఠాల మహాక్షేత్రం శ్రీ శివ నాగ స్వామి గారు గణేష్ మండపాన్ని సందర్శించి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. గణపతి మండప యాత్ర విశిష్టత, భగవన్నామ స్మరణ ప్రాధాన్యత, సనాతన ధర్మ విలువలు, ధర్మం--భక్తి--సేవ--సత్యవర్తన వంటి సద్గుణాల ఆవశ్యకత, మోక్ష సాధన దిశగా మానవ జీవన ప్రయాణం వంటి అంశాలపై ఆయన ఆధ్యాత్మిక వివరణ ఇచ్చారు.

గణపతి మండప యాత్ర వంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం, సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. నిత్యజీవితంలో భగవన్నామ స్మరణను అలవర్చుకోవడం ద్వారా భక్తిభావాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ శివ నాగ స్వామి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు శ్రీ విఘ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దోసకాయను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కేతవరపు రామకృష్ణ, సున్నం భూలక్ష్మి, వద్దిపర్తి హరి కృష్ణ,కుంజ ధర్మా, కుంజ సంతోష్, , పులిపాటి సుబ్బలక్ష్మి, రమేష్, సాయి కౌశిక్, లత, శ్రీదేవి, వీరమనీ, నిర్మల, వీరమ్మ, శ్రీను, సుధారాణి, భువనేశ్వరి, అంజలి, కౌసల్య, స్వరూప, నాగమణి, అనిత, సుశీల, హన్సిక, యామిని, వాణి, మాధవి, తులసి, షకీలా, యమునా, దుర్గా, శివాని, వరలక్ష్మి, రమాదేవి, పెద్ద ఎత్తున మహిళా భక్తులు మరియు కాలనీ వసూళ్లు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు.



**సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టేకులపల్లి మండల అధ్యక్షులు ఆంగోత్ సంతులాల్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆధారేషన్ కలిగి ఉన్న ప్రతి రేషన్ డీలర్ల సభ్యత తీసుకోవాలని ఈ సభ్యత్వం వల్ల డీలర్ కుండే ఉపయోగాలను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ రావు. అజ్మీర రామ గూగుల్ ఏం చందర్ గోగ్గల కళ్యాణ్.సోలం రాంబాబు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## లచ్చగూడెంలో ఘనంగా పోషణ మాసం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**లచ్చగూడెం: పోషకాహార ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న తొమ్మిదవ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా లచ్చగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే టేక్ హోమ్ రేషన్ టి హెచ్ ఆర్ పోషకాహార పదార్థాలతో తయారు చేసిన వివిధ రకాల వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ చింతకాని సెక్టార్ సూపర్‌వైజర్ సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు టి హెచ్ ఆర్ ద్వారా అందించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. వాటి ద్వారా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం, పోషకాహార లోపాన్ని నివారించడంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే ు౧= ఆహార పదార్థాలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. వాటితో రుచికరమైన, పోషక విలువలు కలిగిన వంటకాలను ఇంటివద్ద తయారు చేసుకునే విధానాన్ని తల్లులకు వివరించారు.పోషణ మాసం ద్వారా చిన్నారుల ఆరోగ్యం, గర్భిణీలు, బాలింతల పోషణతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల రజిని, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కొడుమూరు వెంకటేశ్వర్లు, సీఆర్‌పీ నిర్మల, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, తల్లులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్లకు సర్వే ప్రారంభం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామపంచాయతీల పరిధిలో చేయూత పింఛన్లకు సంబధించిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైంది. చిన్నమండవ సర్పంచ్ పర్చ రామచంద్రరావు మాట్లాడుతు గ్రామంలో ఎవరైతే పెన్షన్ అప్లై చేసుకున్నారో వారి ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహించడం జరుగుతుందని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను పరిశీలిచటం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హతలను తనిఖీ చేసి, లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు ... ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ పాల్గొన్నారు.

## మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రామకృష్ణాపురం: మత్తేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం లిచైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం ఉదయం రామకృష్ణాపురం , మర్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ నిర్మాణానికి సంబంధించిన అంశాలతో పాటు మార్కెట్ కమిటీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. అలాగే మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న పైకముకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, ఇతర నిర్వహణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ నామాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పర్సగాని తిరుపతిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున్, ఎస్కె కాసిం, మేకపోతుల రేవతి, సింగు లక్ష్మి, భూక్య బాలాజీ, కే. సత్యనారాయణ గౌడ్, నర్సింశెట్టి శ్రీనివాసరావు, వడ్డెపల్లి వీర రాఘవులు, వెంకటప్పయ్య, మట్ట బాబురెడ్డి తదితరులతో పాటు మార్కెట్ కార్యాలయ సిబ్బంది నాగరాజు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## షాదు నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడు



ఐదో రోజు ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

**షాద్నగర్ కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 18:** షాద్నగర్ నియోజకవర్గంలో విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఐదో రోజు బి కామ్ విద్యార్థులు ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కళాశాల,ప్రాంగణంలోభక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు నిర్వహించి, విద్యార్థులు, అధ్యాపకులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భవాని శంకర్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించి, విద్యార్థులకు జ్ఞానం, ఏకాగ్రత, విజయాన్ని ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వినాయక చవితి వేడుకలను కళాశాలలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.కళాశాల డైరెక్టర్ వి.విశ్వనాథ్, మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు సుఖసంతోషాలతో, విజయాలతో నిండాలని గణనాథుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కరుణాకర్ నిజ లింగం రఘు మరియు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఎం ఎస్ పి మధిర మండల అధ్యక్షుడిగా మేష పోగు ఇర్మియ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక..





కోశాధికారి వేల్పుల మోహన్ రావు మాదిగ


**మధిర సెప్టెంబర్18(సికె న్యూస్)ప్రతినిధి.** ఎమ్మార్పీఎస్ మధిర మండల నూతన కమిటీ నిర్మాణంకి ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా ఇంచర్జ్ కందికట్ల విజయ్ మాదిగ, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ఎం ఎస్ పి మాజీ జిల్లా అధ్యక్షులు తూటికశీటి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మధిర ఇంచార్జ్ పార్సపు ఏనుక మాదిగ ఆధ్వర్యంలో, మధిర మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ నూతన మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.

లిఏకగ్రీవంగా ఎన్నికైన మధిర మండల ఎం ఎస్ పి నూతన కమిటీ మండల అధ్యక్షుడు: ఎం ఎస్ పి మేష పోగు ఇర్మియ మాదిగ

అధికార ప్రతినిధి: బంక జవరత్న మాదిగ ప్రధాన కార్యదర్శిలు ఇరుగు పుల్లారావు మాదిగ

పగిడిపల్లి కాసిం మాదిగ ఉపాధ్యక్షులు పుట్ట భాస్కర్ మాదిగ కనకపుడి వెంకన్న మాదిగ, మంద ఆదాం మాదిగ, కోశాధికారి వేల్పుల మోహన్ రావు మాదిగ, కార్యదర్శులు గొల్లమందల స్వామి దాస్ మాదిగ, చాట్ల ఈశ్వరయ్య మాదిగ, సహాయ కార్యదర్శి చర్మాల స్వామి మాదిగ మారిపోగు రామారావు మాదిగ, సంగెపు రామారావు కార్యవర్గ సభ్యుడు పార్శపు నాగేశ్వరరావు మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, రాయవరపు దాసు మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు ఎస్.కె రంజాన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పల్లె పోగు స్వామి మాదిగ, ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు ఎండి జమీర్, ఎస్కే దస్తగిరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారుల సస్పెన్షన్



Sri Vinay Kumar, IFS
Prl. Chief Conservator of Forests
(Head of Forest Force)(FAC)

TGFD – Illegal Storage of Teak Logs at Musmi(V) of Range of Mahabubabad District Raids conducted by officials in the village - Irregularities committed by during the raids - Detailed enquiry report submitted - Krishna, Forest Range Officer, Kothaguda Range of Ma District - Suspension from service - Orders issued- Reg.



**సికె న్యూస్ మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి :దుర్గం :మురళి** కొత్తగూడ మండలం లో కలప రవాణా అక్రమ పట్టివేతవ్యవహారం కొత్తగూడ మండలం లోని ఎఫ్అర్ వో తో పాటు ఇద్దరు బీట్ కానిస్టేబుళ్ల పై వేటు పడింది మండలం లోని ముస్మీలో అక్రమ టేకు కలప రణగాపట్టివేత విషయంలో అటవీ శాఖ అధికారులు వేల్లువెత్తాయి ఈఘటనలో ఎఫ్ఆరోవో వంశీ కృష్ణ తో పాటు ఇద్దరు బీట్ ఆఫీసర్లను సస్పెండ్ చేస్తూ ఉన్నతా అధికారులు ఉత్తర్వులు జారి చేశారుద

# ఇల్లూరు ఏటి వద్ద వెలుగులు

- నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా లైటింగ్ ఏర్పాటు



**మధిర సెప్టెంబర్ 18(సికె న్యూస్)ప్రతినిధి.**

మధిర మండలం ఇల్లూరుగ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఏటివద్ద రాత్రివేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న చీకటి సమస్యకు పరిష్కారం లభించింది. ఇల్లూరు ఏటి వద్ద బ్రిడ్జి సమీపంలో గ్రామ సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు, రాత్రివేళల్లో ఇబ్బందులు లేకుండా వెలుతురు అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఏటా వినాయక నిమజ్జనం సమయంలో ఏటి పరిసరాల్లో చీకటి కారణంగా ఇబ్బందులు ఎదురయ్యేవి. ఈసారి సమస్యను గుర్తించి బ్రిడ్జి వద్ద లైట్లు ఏర్పాటు చేయడం పట్ల సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి గారికి, ఉప సర్పంచ్ కోట వరుణ్ కి, పాలకవర్గానికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ చర్య అభినందనీయమని పేర్కొన్నారు..

# వ్యక్తి కనబడుటలేదు కేసు నమోదు చేసిన పోలీసులు



**సెప్టెంబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట:** ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సంద స్వామి వయస్సు (38) గురువారం సాయంత్రం తన ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో, చుట్టుపక్కల, వెతికిన మరియు బంధువుల వద్ద కూడా వెతికిన ఆచూకీ తెలవకపోవడంతో , అతని భార్య సంద బాగ్య లక్ష్మి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వనంవారి కృష్ణాపురంలో బీఎల్ఏల ఆత్మీయ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మధిర సెప్టెంబర్ 18(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర ముదిగొండ మండలంలోని వనంవారి కృష్ణాపురంలో నిర్వహించిన బీఎల్ఏల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీ కర్నాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు బుచ్చి రామయ్య దంపతులు, నకిరికంటి గోవింద్, గోపాలారావు, గొల్లమందల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# పెంజర్లలో భూమిపై అసెంబ్లీలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిపై ఆరోపణలు

- సభలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- అక్రమ పత్రాలతో భూమి స్వాధీనం చేసుకున్నారని ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ ఆరోపణ
- 'జైనా బేగం' పేరుతో మరో మహిళను సృష్టించి భూమి కాజేశారని ఆరోపణ
- రికార్డులు పరిశీలించి సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మెల్యే డిమాండ్



**షాద్నగర్ కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 18.**

రంగారెడ్డి జిల్లాలో గత పదేళ్లలో జరిగిన భూ అక్రమాల అంశాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకర్ శాసనసభ వేదికగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో 21 ఎకరాల భూమికి సంబంధించిన వ్యవహారంపై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పెంజర్ల గ్రామంలోని సర్వే నంబర్ 305లో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి 'జైనా బేగం' పేరుతో ఉన్న 21 ఎకరాల భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమ పత్రాల ఆధారంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన ఆధీనంలోకి తీసుకున్నారని ఎమ్మెల్యే శంకర్ శాసనసభలో ఇటీవలే ఆరోపించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను శాసనసభలో ప్రదర్శించారు.

స్వాతంత్వానికి ముందు సర్వేనెంబర్ 305లో ఉన్న 21 ఎకరాల భూమి వ్యవహారంలో జైనా బేగం ఇతర దేశానికి వెళ్లిపోగా సదరు లావారిస్ భూమిని

ఎమ్మెల్సీ మరి కొంతమంది అన్యాక్రాంతం చేసే విధంగా

తప్పుడు పద్ధతులతో భూమిని కాజేచేశాని శాసనసభలో పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ఆధారాలను ప్రభుత్వానికి సమర్పిస్తున్నానని దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సభలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు, అసైన్డ్ భూముల విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై ఎవరు ఉన్నా సరే సమగ్ర విచారణ అవసరమని ఎమ్మెల్యే శంకర్ డిమాండ్ చేశారు. పెంజర్ల భూమి వ్యవహారంలోనూ సంబంధిత రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన భూ వ్యవహారాల్లో ఎక్కడైనా అక్రమాలు జరిగి ఉంటే వాటిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వీరపల్లి శంకర్ అసెంబ్లీలో కోరారు. ప్రజలు, పేదలకు సంబంధించిన భూములు అన్యాక్రాంతమై ఉంటే వాటిని గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే అటా"కింగ్"

గత ప్రభుత్వ హయాంలో

కొందరు ప్రభుత్వ పెద్దలు

చేస్తున్న భూ అక్రమాల విషయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కొన్ని అంశాలను ఇదివరకే సభ దృష్టికి తెచ్చిన సంగతి విధితమే. ఇదే సందర్భంగా తిమ్మాపూర్‌లో భూదాన్ భూములు, శంషాబాద్‌లో ప్రభుత్వ భూములు, మొయినాబాద్ అజీజ్‌నగర్‌లో అసైన్డ్ భూమికి సంబంధించిన పలు అంశాలను కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. గత పాలనలో భూ రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్లపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా పరిశీలించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతల తీరుపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అటాకింగ్ విధానం పట్ల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు..

# టేకులపల్లి మండలం ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని తాసిల్దార్ కి వినతి పత్రం అందించిన. ఏఐకెఎమ్ఎస్. నాయకులు.





**సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** టేకులపల్లి మండలం ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందించడం జరిగింది. తాసిల్దార్ కార్యాలయం ఎదుట భూక్య నర్సింగ్ మాట్లాడుతూ వర్ష ప్రభావం లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని. ఏఐకెఎమ్ఎస్. మండల అధ్యక్షుడు రామ్ చంద్ ఐఎఫ్టియు నాయకులు డి ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి టేకులపల్లి మండలానికి కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా దానం మిన్న

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్
- శ్రీ వినాయక సేవ సమితి,శ్రీ రామ్ నగర్ కాలనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు
- హాజరైన కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూర్ సి.కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 18 :** షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీరామ్ నగర్ కాలనీ లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్తూరు సిఐ నాగార్జున రెడ్డి అన్నదానం మహా దానం ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక వంటి ఆశయాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ ఆహారం లేకపోతే జీవితమే లేదు అందుకే అన్నం పరాబ్రహ్మ స్వరూపం అంటారు అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ కాలనీలో శ్రీ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,సీఐ నాగార్జున రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్ని దానాలలో కెల్లా అన్న దానం మీన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్న ప్రసాదాన్ని వృధా చేయకుండా చూడవలసిన బాధ్యత ప్రతి భక్తుడిపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఎస్సై గోపాలకృష్ణ, డిప్యూటీ ఎమ్మార్వో జంగయ్య, మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్, మాజీ ఎంపిటిసి అనురాధకృష్ణ గౌడ్,రంగాపూర్ వార్డ్ సభ్యుడు నవపేట్ శ్రీనివాస్ గౌడ్,నాయకులు చిల్కమర్రి నరసింహ,కిషన్ నాయక్, కాలనీవాసులు రాజేందర్ ప్రసాద్,సురేందర్ ప్రసాద్, వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, పెప్సీ కృష్ణ గౌడ్,రామకృష్ణ,శ్రీశైలం,విక్రమ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రంలో కందుల రజనికి పీహెచ్.డీ.



**పటాన్చెరు,సెప్టెంబర్ 18,సికే న్యూస్:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కందుల రజని డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సమీప బీజగణితాలలో రఫ్ సెట్ల సిద్ధాంతానికి చేసిన కృషి'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. నరసింహస్వామి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనిశ్చితి, అసంపూర్ణ సమాచారాన్ని పరిష్కరించడంలో, డాక్టర్ రజని పరిశోధన రఫ్ సెట్ సిద్ధాంతం, సమీజ బీజగణిత నిర్మాణాల అధ్యయనాన్ని ముందుకు తీసుకువెళ్తుందని తెలియజేశారు. ఆమె కృషి రఫ్ సమీప బీజగణితాల భావనను పరిచయం చేస్తుందని, రఫ్ ఐడియల్స్, రఫ్ సబ్ స్ట్రక్చర్లు, వాటి బీజగణిత ధర్మాలు, పరస్పర సంబంధాలను పరిశీలిస్తుందని వివరించారు. ఇది అనిశ్చితిలో బీజగణిత నిర్మాణాలను అన్వేషించడానికి ఒక చట్రాన్ని అందిస్తుందన్నారు.

ఆమె చేసిన గణనీయమైన పరిశోధన కృషి, ఆమె అకడమిక్ నైపుణ్యాన్ని, గణిత పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలనే ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. దీనిని అనుబంధ రంగాలలో కూడా వినియోగించే అవకాశం ఉందన్నారు.

డాక్టర్ రజని సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు, ఈ విశిష్ట విద్యా సాధనకు, గణిత శాస్త్ర రంగానికి ఆమె చేసిన విలువైన కృషిని అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సోపుటప్పు రాజకీయాలను మానుకోవాలి.

మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్

గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు గత30 స"లుగా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో వివిధ పదవులు అనుభవిస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ నయవంచక పాలన చేస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మండలపార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ ఆరోపించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల సుమారు 16 సిమెంట్ కంపెనీలు ఉండగా స్థానికులకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేక హైదరాబాద్ విజయవాడ గుంటూరు పరిసర ప్రాంతాల్లో హోటల్లో పనిచేస్తూ ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారని, సిమెంట్ కంపెనీలను తన ఎన్నికల ఫండ్ కోసం ఉపయోగించుకుంటున్నారని కృష్ణా నాయక్ ఆరోపించారు.

స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎంతమందికి ఏ ఉద్యోగాలు ఇచ్చారో ఇప్పటివరకు ఒక లెక్క లేదని సిఎస్ఆర్ ఫండ్ మినరల్ ఫండ్ ఏమయ్యాయో కూడా అర్థం కావట్లేదని దీనిపై వెంటనే ఉత్తంకుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

గతంలో హుజూర్నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాలో ఏఏ కంపెనీలలో ఎంతమందికి ఎటువంటి ఉద్యోగాలు ఇచ్చారో డేటా తో సహా బయటపెట్టాలని గుగులోతు కృష్ణ నాయక్ డిమాండ్ చేశారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేయడం ఉత్తమ్ కుమార్ రెడ్డికె సాధ్యమని ఆరోపించారు.లి

హుజూర్నగర్ లో జాబ్ మేళా అని చెప్పి మభ్యపెట్టి మోసం చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు కోదాడలో జాబ్ మేళా అని పెట్టి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు చైతన్యమయ్యారని మీ యొక్క మోసాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పి మీరు ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే తిరిగి పంపించే ఆలోచనలో హుజూర్నగర్ కోదాడ ప్రజలు ఉన్నారని దుయ్యబట్టారు. ఉత్తంకుమార్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీలలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో డేటాతో సహా బయటపెట్టి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గిరిజనులు మోసం చేసుకుంటా తన వెంట తిప్పుకొని ఏ ఒక్క గిరిజన గిరిజనులకు తగిన పదవులలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని గిరిజనుల మీద ప్రేమ ఉంటే కార్పొరేషన్ చైర్మన్ లలో ఎమ్మెల్సీ పదవులలో గిరిజనులకు అవకాశం కల్పించాలని వారు అన్నారు కేవలం వారి స్వార్థం కోసం గిరిజనులను ఓటు బ్యాంకు వాడుకుంటున్నారని వారు చెప్పారు తక్షణమే ఉత్తంకుమార్ రెడ్డి



సోపోటాపు రాజకీయాలు మానుకోవాలని వారు కోరారు

### మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతలకు ఘన సన్మానం



మధిర సెప్టెంబర్ 18(సికె న్యూస్)ప్రతినిధి.మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ సభ్యులందరూ కలిసి వినాయక చవితి ఉత్సవాలకు విగ్రహాన్ని అందించిన యరమల సాంబశివారెడ్డి మరియు లడ్డు పాట పాడిన ఇంతియాజ్ అలీ పాషా , 50కెజీల పులిహోర ప్రసాదం స్వయంగా తయారుచేసి అందించిన సుకూర్ మరియు ఉత్సవాలకి సర్వీస్ చేసిన శీలం శ్రీనివాసరెడ్డి అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని దగ్గరుండి పర్యవేక్షించిన వెలివేల శ్రీధర్ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆలా ప్రసాద్ మాట్లాడుతూ మన అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి ఉత్సవాలు చూస్తుంటే సౌభాతృత్వం వెల్లి విరిసింది అని సమాజానికి ఇది చాలా మంచి పరిణామం అని లడ్డు పాటని ఒక ముస్లిం సోదరుడు దక్కించుకోవడం మరియు ఇంకో ముస్లిం సోదరుడు పులిహోర ప్రసాదం స్వయంగా తయారు చేసి అందించడం మన అసోసియేషన్ కులమతాలకు అతీతంగా అన్ని మతాలు సోదర భావంతో ఇటువంటి పండుగలు కలిసి నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు మరియు మునగాల తిరుపతి రెడ్డి సభ్యులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వల్లపోతు ప్రసాద్ రావు చుక్కా రాంబాబు జంగా శ్రీనివాస్ రెడ్డి చల్లా సత్యనారాయణ బూస కోటేశ్వరరావు లింగంపల్లి అప్పారావు కోలగాని ప్రసాద్ కోలగాని శ్రీనివాసరావు ఎస్బిఐ రాజశేఖర్ రెడ్డి పిల్లి నరసింహారావు వట్టే సైదులు మేడ గోపీనాథ్ షేక్ జానీ ఫైర్ పిచ్చిరెడ్డి సముద్రాల ఉపేంద్ర జనగాం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## గురుకుల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహఏన్కూరు సెప్టెంబర్ 19 2026: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలోని వైద్య బృందం గురుకుల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పరిశీలించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు విద్యార్థులకు ఉన్న అనారోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వారికి తగిన వైద్య సూచనలు అందించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు చికిత్స అందిస్తూ, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని వైద్యులు సూచించారు. పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామం శ్రీ అయ్యప్ప గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

పీటల మీద కూర్చున్న దంపతులు. నల్లమోతు రాంబాబు ౘ సునీత.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో శ్రీ అయ్యప్ప గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ విగ్నేశ్వర స్వామి విగ్రహం వద్ద శ్రీ నల్లమోతు రాంబాబు – సునీత దంపతులు పీటల మీద కూర్చొని స్వామివారికి అభిషేకం కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామివారి ఆశీస్సులు దీవెన లతో ప్రొద్దుటూరు గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి వారిని మనసారా వేడుకున్నారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములను భక్తులు స్వీకరించి స్వామివారి సన్నిధిలో పరవశించిపోయారు దీంతో ప్రొద్దుటూరు గ్రామంలో భక్తి భావంతో పండుగ వాతావరణం నెలకొన్నది అనంతరం స్వామివారి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో స్వామివారి భక్తుల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

## పెండెం బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే పద్మావతి**

గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన కోదాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు తండ్రి పెండెం బిక్షం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి శుక్రవారం అప్పన్నపేట గ్రామానికి చేరుకుని పెండెం బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పెండెం బిక్షం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఈ విషాద సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అనంతరం పెండెం బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పెండెం బిక్షం మృతి పట్ల ఎమ్మెల్యే నలమాల పద్మావతి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబంలో పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. పెండెం బిక్షం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విషాద సమయంలో అండగా ఉంటాం కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే పద్మావతి సూచించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. పెండెం కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ కటకం రమేష్ సర్పంచులు గుండు రామాంజిగౌడ్ కటకం వేణు నందిపాటి కవిత జానయ్య మాజీ సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ బిక్షం పరమేష్ ఎస్.కె చాంద్ ఎడవెల్లి బాల సైదులు బత్తిని అంజయ్య పెండెం మహేష్ వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధువులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూరులో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



**ఓటర్ల ధ్రువపత్రాల స్వీకరణను పరిశీలించిన ఏసీఎల్బీ అధికారి శ్రీజ**

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు సెప్టెంబర్ 19 2026: మండలంలోని ఆరికాయలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఏసీఎల్బీ అధికారి శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి ధ్రువపత్రాల స్వీకరణ, వాటి పరిశీలన ప్రక్రియను స్వయంగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని సూచించారు. ధ్రువపత్రాల స్వీకరణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్. శ్రీనివాసరావు, ఎన్నికల సహాయ అధికారి (ఏఈఆర్ఓ) అనూష, బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) అమల, జిపిఓ మౌలాలి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణే భవిష్యత్ తరాలకు మనం అందించే గొప్ప బహుమతి

సికె.న్యూస్.బోథ్

నీటిని కాపాడుకుందాం .. భవిష్యత్ తరాలకు భరోసా కల్పిద్దాం

నీటి సంరక్షణ దినోత్సవం సందర్భంగా సంతోష్ జాదవ్ పిలుపు

నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద. ప్రతి చుక్క నీటిని సంరక్షించడం మనందరి సామాజిక బాధ్యత అని సంతోష్ జాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.నీటి వృథాను అరికట్టి, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ చర్యలు విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి నుంచి గ్రామం వరకు ప్రతి ఒక్కరూ నీటి పొదుపును ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.

ఇంకుడు గుంతలు -- భూగర్భ జలాలకు జీవనాధారం

వర్షపు నీరు వృథాగా కాలువల్లోకి వెళ్లకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపడితే భూగర్భ జలాల నిల్వలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువులు--కుంటల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ వంటి చర్యలకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు.

ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానంలో భాగమని సంతోష్ జాదవ్ పేర్కొన్నారు. నీటి వనరులను కాపాడుతూ, ప్రతి గ్రామంలో నీటి భద్రతను బలోపేతం చేసే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారర

" నీటిని వృథా చేయొద్దు .. ప్రతి చుక్కను ఒడిసిపట్టండి "
ఇంకుడు గుంతలు నిర్మిద్దాం .. భూగర్భ జలాలను పెంచుదాం నీటిని కాపాడితేనే .. రేపటి తరాన్ని కాపాడగలం "

సంతోష్ జాదవ్ కాంగ్రెస్ పార్టీ



## కోతుల బెడద నివారణకు వినూత్న చర్యలు

చింపాంజీ దుస్తులతో సిబ్బంది సంచారం.. సర్పంచ్ ప్రవీణ్ చొరవ



సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ

ఏన్కూరు సెప్టెంబర్ 19 2026: కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులకు ఉపశమనం కల్పించేందుకు ఏన్కూర్ మండలం టీ.ఎల్.పేట గ్రామపంచాయతీ వినూత్న చర్యలు చేపట్టింది. గ్రామంలో కోతుల సంఖ్య పెరగడంతో ఇళ్లలోకి ప్రవేశించడం, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, ప్రజలను భయాందోళనలకు గురిచేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ ప్రవీణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పంచాయతీ సిబ్బందికి చింపాంజీ దుస్తులు వేయించి గ్రామంలోని వీధుల్లో తిప్పారు. చింపాంజీ ఆకారంలోని దుస్తుల్లో సిబ్బంది సంచరిస్తూ కోతులను బెదరించి గ్రామ పరిసరాల నుంచి తరిమికొట్టే ప్రయత్నం చేశారు. కోతుల బెడదను తగ్గించేందుకు గ్రామపంచాయతీ చేపట్టిన ఈ వినూత్న చర్య స్థానికుల దృష్టిని ఆకర్షించింది. ప్రజల రోజువారీ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ ప్రవీణ్ తీసుకున్న చర్యపై గ్రామస్థులు స్పందించారు. కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మరిన్ని చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి... సర్పంచ్ పర్చ రామచంద్రరావు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో సర్పంచ్ పర్చ రామచంద్రరావు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో ముందుండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు,విద్యార్థులకు మెన్ ప్రకారం భోజనం అందించాలని కోరారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, భూక్యా కిషన్ అంగన్వాడీ టీచర్ నిర్మల పాల్గొన్నారు

## మరాఠాల సంఘం ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ సావంత్ సచిన్‌కు ఘన సన్మానం



సికె.న్యూస్. ప్రతినిధి. అదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లా మరాఠా సమాజం సమస్యలను ఏఐసీసీ ఇన్‌చార్జ్ సావంత్ సచిన్ దృష్టికి తీసుకెళ్లిన మరాఠా సంఘం నాయకులు
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు మరాఠా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్ సావంత్ సచిన్ గారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా మరాఠా సంఘం పెద్దలు సావంత శివాజీ గారు , సంతోష్ జాదవ్ గారు శాలువాతో సావంత్ సచిన్ గారిని ఘనంగా సత్కరించారు.

అనంతరం ఆదిలాబాద్ జిల్లాలోని మరాఠా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, విద్య, ఉపాధి మరియు సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను సావంత్ సచిన్ గారి దృష్టికి తీసుకెళ్లారు. మరాఠా సమాజం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. మరాఠా సంఘం ప్రతినిధులు వివరించిన సమస్యలను సావంత్ సచిన్ గారు సానుకూలంగా విని, సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మరాఠా సమాజం అభివృద్ధి, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు.

## చౌటుప్పల్ ఆర్డీవోకు రైతుల వినతిపత్రం.



సీకే న్యూస్, వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు, సెప్టెంబర్ 18: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామ పరిసరాల రైతులు చౌటుప్పల్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గౌరెల్లి--భద్రాచలం నేషనల్ హైవే నిర్మాణం కోసం పోచంపల్లి, వలిగొండ మండలాల్లో భూసేకరణ చేసిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. న్యాయమైన పరిహారం నిర్ణయించే వరకు తమ భూముల్లో రహదారి నిర్మాణ పనులు చేపట్టవద్దని రైతులు విజ్ఞప్తి చేశారు.

అర్బిట్రేషన్ ద్వారా భూసేకరణ పరిహారాన్ని పునఃపరిశీలించి సముచితంగా న్యాయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎకరాకు సుమారు రూ. 11 లక్షల నుంచి రూ. 29 లక్షల వరకు మాత్రమే నష్టపరిహారం అందించినారని రైతులు తెలిపారు.

అదే భూములకు ఓపెన్ మార్కెట్‌లో ఎకరాకు రూ. కోటి నుంచి రూ. 3 కోట్ల వరకు విలువ ఉందని పేర్కొన్నారు. కనీసం రూ. 38 లక్షల నుంచి రూ. 1.20 కోట్ల వరకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. పోచంపల్లి, వలిగొండ మండలాల భూబాధిత రైతులకు నిర్ణయించిన పరిహారాన్ని ప్రస్తుత మార్కెట్ విలువల ఆధారంగా పునఃపరిశీలించాలని కోరారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన, సముచితమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు.

ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఆర్డీవోకు వివరించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం పోచంపల్లి మండలం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బోథ్ నియోజకవర్గంలో బీజేపీకి బిగ్ షాక్

- కేసీఆర్--కేటీఆర్ నాయకత్వంపై నమ్మకంతో బీఆర్ఎస్‌లోకి బీజేపీ సీనియర్ నేతలు
- ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న పూడూరు రాకేష్ రెడ్డి, రోహిత్
- రానున్న రోజుల్లో బోథ్ పట్టణంలో కాలిగా దిశగా కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరికలు



సికె.న్యూస్.బోథ్‌బోథ్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం బీజేపీకి చెందిన సీనియర్ నాయకులు పూడూరు రాకేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రోహిత్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో వారు గులాబీ కండువా కప్పుకున్నారు. రాకేష్ రెడ్డి తో పాటు నాయకులు ముత్యం, సురేష్, సబీన్, చిన్ను, క్రాంతి, శ్రావణ్, రాహుల్, సతీష్, ధీరజ్ లతో పాటు 100 మంది పలువురు యువకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి, వివిధ పార్టీల నాయకుల నుంచి ఆదరణ పెరుగుతోందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన అభివృద్ధి, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పలువురు నాయకులు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని తెలిపారు. "బీజేపీకి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం బోథ్ నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు నిదర్శనం. గులాబీ జెండా కిందికి వచ్చే ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పిస్తాం. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై మరింత గట్టిగా పోరాడుతాం" అని అనిల్ జాదవ్ అన్నారు. "కేసీఆర్ గారి నాయకత్వం.. కేటీఆర్ గారి పోరాట పటిమ.. బీఆర్ఎస్ కార్యకర్తల బలం మనకు అండగా ఉన్నాయి. బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా మరింత బలంగా ఎగరాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన పూడూరు రాకేష్ రెడ్డి, రోహిత్‌లకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, నాయకులు వినయ్ పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జన కార్యక్రమాలను సరైన సమయంలో పూర్తి చేయాలి.

- ఇచ్చోడ పట్టణ కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను దర్శించిన జిల్లా ఎస్పీ.
- నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.
- నిమజ్జన ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు.
- రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, పాటలు ఏర్పాటు చేయవద్దు.
- ఇచ్చోడ మండల కేంద్రంలోని సోనార్ గల్లీ, ఎస్సీ కాలనీ, రెడ్డి కాలనీ లలోని గణపతి మండపాల ను దర్శించిన జిల్లా ఎస్పీ.
- 6 మండపాల సందర్శన.
- యువతతో నేరుగా మాట్లాడి సూచనలు.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



సికె.న్యూస్. ఇచ్చోడ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో జరగడానికి యువతతో నేరుగా మాట్లాడుతూ పోలీసు ప్రజల సత్సంబంధాలను మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించి గణనాథుని సేవలో పాల్గొన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని సోనార్ గల్లీ, ఎస్సీ కాలనీ, రెడ్డి కాలనీ ప్రాంతాలలోని పలు ప్రధాన గణపతి మండపాలను దర్శించి గణపతి మండప కమిటీ సభ్యులతో నేరుగా మాట్లాడి నిమజ్జనాన్ని సరైన సమయంలో పూర్తి చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు మండల కేంద్రంలోని 6 మండపాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మండపాల వద్ద జిల్లా ఎస్పీ గారిని ఘనంగా సత్కరించిన గణపతి మండప కమిటీ సభ్యులు. నిమర్జనం ఉత్సవాలలో ఎలాంటి డీజే లకు మరియు లేజర్ లైట్ లకు, పేపర్ చెల్లె యంత్రాలకు అనుమతి లేదని తెలిపారు. డీజే పాటలలో ఎలాంటి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, పాటలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100/112 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. గణపతి నిమర్జనాన్ని సరైన సమయంలో పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడా ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ వి ప్రవీణ్ కుమార్, ఎస్సై బి లీలా కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరం లక్ష్మారెడ్డి అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన

చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు





సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం లక్ష్మారెడ్డి మృతి చెందడంతో కొల్లాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నంబావి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి అంతిమయాత్రలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గజ్జె ఈదన్న యాదవ్, చెల్లెపాడు సర్పంచ్ పెద్ద నరసింహ, చిన్న మారుర్ సర్పంచు మద్దూరి శంకర్, కాలూరు సర్పంచు చిన్నంబావి మండల సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, తగరం ఆటో కుర్మయ్య, మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మీ కురుమయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, సీనియర్ నాయకులు, సంకటి మద్దిలేటి, అయ్యవారిపల్లి స్వామి, టీచర్ రిటైర్డ్ ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంత జయగౌడ్, చిదంబ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన భౌతికకాయానికి నివాళు లర్పించారు.

బీరం లక్ష్మారెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. తమతో సన్నిహితంగా ఉన్న కుటుంబంలో జరిగిన ఈ విషాదం పట్ల పలువురు నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

"అప్పుడిని కోల్పోవడం తీరని లోటు"

బీరం లక్ష్మారెడ్డి మృతి కుటుంబానికే కాకుండా ఆయనతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ తీరని లోటు. ఈ విషాద సమయంలో బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ పరామర్శకు వచ్చిన నాయకులు తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ అంతిమ యాత్రలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రంగినేని అభిలాష్ రావు, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఉమ్మడి మహబూబ్ నగర్ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు కొల్లాపూర్ నియోజక వర్గ సీనియర్ నాయకులు తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కొల్లాపూర్‌లో విషాద వాతావరణం నెలకొంది. బీరం లక్ష్మారెడ్డి భౌతికకాయాన్ని చివరి సారిగా దర్శించుకున్న నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అంతిమక్రియల్లో పాల్గొన్నారు. బీరం లక్ష్మారెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

## పీవీటీజీ గ్రామాల్లో బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ నమోదుపై ప్రత్యేక దృష్టి

### పంచాయతీ భవన నిర్మాణాల పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సికె.న్యూస్.ఆదిలాబాదు:ప్రత్యేక బలహీన తెగల (పీవీటీజీ) గ్రామాల్లోని గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ సేవలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీవీటీజీ ఆవాసాల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేక పలువురికి ఆధార్ జారీలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఏయే గ్రామాల్లోని ఆదివాసీలకు బర్త్ సర్టిఫికెట్లు లేవో గుర్తించి, తక్షణమే వాటిని జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సర్టిఫికెట్లు అందిన వెంటనే ఆయా గ్రామాల్లోనే ప్రత్యేకంగా ఆధార్ క్యాంపులు నిర్వహించి అర్హులందరికీ ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోస్టల్ శాఖ పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు 'బాల్ ఆధార్' ప్రక్రియను చేపట్టి, ఎలాంటి జాప్యం లేకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పోస్టల్ బ్యాంక్, ఈడీఎం సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ, జిల్లా వ్యాప్తంగా దాదాపు 50 గ్రామాల్లో స్థల సమస్యల కారణంగా ప్రారంభం కాని పంచాయతీ భవనాల నిర్మాణాల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో తగిన భూమిని గుర్తించి పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే, ఐటీడీఏ నిధులతో మంజూరై వివిధ దశల్లో నిలిచిపోయిన భవనాల నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న భవనాలను ఆయా సర్పంచ్‌లు, ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని నిమజ్జనాల సందర్భంగా మండలాల్లోని చెరువుల వద్ద లైటింగ్, మౌలిక వసతులు, అవసరమైన ఇతర ఏర్పాట్లు చేపట్టి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా శాంతియుతంగా పండుగ వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలన్నారు.

ఈ సమావేశంలో డీపీవో రమేష్, డీఎల్‌పీవో ఫణీందర్, ఈడీఎం రవి, పోస్టల్ బ్యాంక్ అధికారి రాజేష్ కుమార్, పలు మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సాగు విధానాలను అలవర్చుకోవాలి

బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్



సికె.న్యూస్.బోథ్:బోథ్ మండలంలోని డెమ్మి గ్రామంలో ఈరోజు ఆత్మ ఆధ్వర్యంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ గారు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం, ప్రధాన పంటల సాగు యాజమాన్యం, హెచ్‌టీ కాటన్ సాగు ప్రతికూల ప్రభావాలు, నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఆత్మ శాస్త్రవేత్త డా. రఘువీర్ మాట్లాడుతూ నానో ఎరువులను వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు వినియోగించాలని, శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టాలని రైతులకు సూచించారు.

గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ, రైతులు సేంద్రియ పద్ధతులతో పాటు శాస్త్రీయ, ఆధునిక సాగు విధానాలను అలవర్చుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వద్దకే వచ్చి అవగాహన కల్పిస్తున్నందున, రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రధాన పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుపై కూడా దృష్టి సారించాలని సూచించారు.

### డెమ్మి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

అనంతరం గ్రామ ప్రజలు సరైన రహదారి సౌకర్యం, అంగన్‌వాడీ పాఠశాల ఏర్పాటు, అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని కోరారు. దీనిపై గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ ఈ సమస్యలను ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గజేందర్ సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి, అంగన్‌వాడీ పాఠశాల మంజూరుకు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీధర్ స్వామి, ఆత్మ రవితేజ, ఏఈఓ ఎస్.కె. వాహిద్, శాస్త్రవేత్త డా. రఘువీర్, ఆత్మ డైరెక్టర్లు ఎస్.కె. అబుద్, రహీముద్దీన్, గ్రామ పెద్ద దారం సింగ్ నాయక్, వార్డు సభ్యులు, రైతులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి కారణంగా కూలిన ఇల్లు,



సెప్టెంబర్ 18 సీ కే న్యూస్ చేగుంట చేగుంట మండలం కర్ణాలపల్లి గ్రామంలో గత 2, రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నిరుపేద కుటుంబానికి చెందిన కానుగంటి బైరమ్మ ఇల్లు శుక్రవారం ఉదయం ఒకసారిగా కూలిపోయింది. అక్కడే పడుకున్న బైరమ్మకు సల్ప గాయాలు అయినవి, విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ శివ , వార్డ్ సభ్యులు,గ్రామ జి, పి ఓ,కార్యదర్శితో కలిసి కూలిన ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ఉపసర్పంచ్ హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# యువ టూరిజం క్లబ్‌లతో పర్యాటకంపై అవగాహన

**ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు**

**సికె.న్యూస్. ఆదిలాబాద్** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని యువ టూరిజం క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వివిధ పోటీలు నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని గెజిటెడ్ నంబర్--1 పాఠశాలలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు.
విద్యార్థుల్లో పర్యాటక ప్రాధాన్యతతో పాటు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి సంపదపై అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికితీయడం లక్ష్యంగా వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, నాటికలు, నృత్యం వంటి పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 21 పాఠశాల స్థాయి, 3 కళాశాల స్థాయి యువ టూరిజం క్లబ్‌లకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇప్పటికే ఈ నెల 15, 16 తేదీల్లో మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించగా, ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరయ్యారు.
విద్యార్థి దశ నుంచే పర్యాటక రంగంపై అవగాహన



పెంపొందించడంలో యువ టూరిజం క్లబ్‌లు కీలకంగా పనిచేస్తాయని అధికారులు తెలిపారు. జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవి, డీఐఈఓ జాదవ్ గణేష్, జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, సెక్టోరల్ అధికారి ఉష్కం తిరుపతి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణా పురం లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ నరేష్





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఐ నరేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు, స్థానికులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదానం చేయడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని ఎస్సై.నరేష్.పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని పెంపొందించుకోవాలని, అవసరమైన వారికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. విఘ్నేశ్వర స్వామి ఆశీస్సుల తో యువత ఆయురారోగ్యాలతో పాటు చెడు మార్గం వైపు వెళ్ళకూడదని,ఈ సంవత్సరం వర్షాలు కురిసి రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు. గండారపు రామారావు. తిరుపతా చారి. శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు, , మహిళలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన నరేందర్‌కు ఘన సత్కారం

**గద్వాల పేరు నిలబెట్టేలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**
**మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :గద్వాల జిల్లా కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన జ్యోతి--నాగరాజ్ దంపతుల కుమారుడు నరేందర్ నారాయణ ఆరోగ్య విశ్వవిద్యాలయం ద్వారా మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా శుక్రవారం గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.
ఈ సందర్భంగా బీఎస్ కేశవ్ మాట్లాడుతూ నరేందర్ సాధించిన విజయం తల్లిదండ్రులకు, గద్వాల ప్రజలకు గర్వకారణమన్నారు. పట్టుదలతో చదివి వైద్య విద్యలో ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి సమాజానికి సేవ చేస్తూ గద్వాల పేరును మరింత ఉన్నతంగా నిలబెట్టాలని నరేందర్‌ను అభినందించారు. నరేందర్ విజయం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ లతా రామకృష్ణ, 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, 24వ వార్డు కౌన్సిలర్ గువ్వల గోపాల్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరి రాము, సాక్రే శ్రీనివాసులు, తిప్పన తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

**సి కె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం: ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్‌లోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా "ఎల్‌నినో ఎఫెక్ట్" అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.పోటీలో ప్రథమ బహుమతి బాసిఫ్ మనాఫ్, ద్వితీయ బహుమతి శ్రీజన్ కుమార్, తృతీయ బహుమతి రిషిత సాధించారు. విజేతలను పాఠశాల యాజమాన్యం మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చైతన్ అభినందించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రావూరి నివేదిత మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమాన్ని రిటైర్డ్



హెడ్‌మాస్టర్ రవికుమార్ నిర్వహించారు. ఈనాడు యాజమాన్యానికి, రవికుమార్‌కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిపక్షాల ఉచ్చులో పడకండి

**శ్రీనివాసనగర్ ప్రజలకు ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పిలుపు**



**సి కె న్యూస్ ప్రతినిది ఖమ్మం:** శ్రీనివాసనగర్ ప్రాంతంలోని 80 అడుగుల రోడ్డు విస్తరణకు సంబంధించిన అంశంపై ప్రజలు వాస్తవాలను తెలుసుకుని, ఎలాంటి అపోహలకు లేదా భయాందోళనలకు గురికావద్దని ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పిలుపునిచ్చారు.
2022లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు 80 అడుగుల రోడ్డు విస్తరణకు సంబంధించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో వచ్చిన కోర్టు తీర్పును జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాలను సంబంధిత హక్కుదారులకు తెలియజేసే ప్రక్రియలో భాగంగా సుమారు 680 ఇళ్ల హక్కుదారులకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు.
అయితే, జిల్లా కలెక్టర్ తరఫున కోర్టుకు సమర్పించిన సమాధానంలో ప్రాంతంలోని వాస్తవ పరిస్థితులు, గతంలో ప్రభుత్వం అక్కడి ప్రజలకు పట్టాలు/హక్కు పత్రాలు మంజూరు చేసిన అంశాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్లు దీపక్ చౌదరి పేర్కొన్నారు."కోర్టు వ్యవహారంలో నోటీసులు రావడం మాత్రమే ఇళ్లను వెంటనే కూల్చివేస్తారనే అర్థం కాదు. హక్కుదారులకు న్యాయపరమైన మార్గాలు ఉన్నాయి. అవసరమైతే వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ హక్కుల పరిరక్షణ కోసం అప్పీల్ చేసుకోవచ్చు. ప్రజలకు పూర్తి వాస్తవాలను వివరించకుండా భయాందోళనలకు గురిచేయడం సరైన విధానం కాదు" అని ఆయన అన్నారు.ప్రజలను రోడ్లపైకి తీసుకువచ్చి, సమస్యకు న్యాయపరమైన పరిష్కారం కనుగొనే బదులు రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని ఉపయోగించుకోవడం వల్ల స్థానిక ప్రజలు మరింత ఆందోళనకు గురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.
"పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉంది"
పేదల ఇళ్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తోందని దీపక్ చౌదరి తెలిపారు. "పేదల ఇళ్లు ఒక్కటి కూడా అనవసరంగా కదలడానికి వీలు లేదని గౌరవ మంత్రి స్పష్టంగా చెప్పారని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఆ విషయాన్ని తెలియజేసినట్లు" ఆయన పేర్కొన్నారు.
ఇళ్లకు సంబంధించిన న్యాయపరమైన అంశం ఏదైనా ఉంటే, హక్కుదారులకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల వెంట ఉంటారని ఆయన తెలిపారు.
"ప్రజలు ఎవరైనా చెప్పిన మాటలను మాత్రమే నమ్మకుండా, అధికారిక నోటీసులు, కోర్టు ఆదేశాలు, ప్రభుత్వ సమాధానాలు వంటి పత్రాలను పరిశీలించాలి. తమ ఇళ్ల విషయంలో ఏ నిర్ణయం తీసుకునే ముందు న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలి. భయపడాల్సిన అవసరం లేదు" అని దీపక్ చౌదరి అన్నారు.
శ్రీనివాసనగర్ ప్రజలు సంయమనం పాటించి, చట్టపరమైన ప్రక్రియపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. ప్రజల ఇళ్లకు, హక్కులకు సంబంధించిన సమస్యలో ప్రజలకు వాస్తవ సమాచారం అందించడం, న్యాయపరమైన పరిష్కారం కోసం కృషి చేయడమే ముఖ్యమని స్పష్టం చేశారు.

## గణపతి ని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం, 16 వార్డ్ లోని నందు ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని గజానన మహోత్సవం సందర్భంగా ప్రతిష్టించిన గణపతి కి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , మరియు మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగినది ఎమ్మెల్యే సతీమణి కి, మున్సిపల్ చైర్ పర్సన్ కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు .
ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ ..
ప్రతి సంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. పూర్వ వైభోగం తీసుకొచ్చే కృషి చేయాలి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.
వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలి. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి అని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది.

## దీక్ష జూనియర్ కాలేజ్ లో డి-స్టార్ట్ స్కాలర్షిప్ పరీక్ష

**10 వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్న డైరెక్టర్లు**

**సి కె న్యూస్ ప్రతినిది చందా నగర్:** దీక్ష జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన "డి-స్టార్ట్ పేరుతో స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్లు రాజు మరియు ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష ఒక మంచి అవకాశమని వారు పేర్కొన్నారు.
ఈ పరీక్షలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 10వ తరగతి నుంచే స్కాలర్‌షిప్ అందించడంతో పాటు, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల చదువుకు కూడా ఆర్థిక సహాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఇతర సంస్థలు అందించని విధంగా ముందుగానే స్కాలర్‌షిప్ అవకాశాన్ని అందించడం ప్రత్యేకతగా నిలుస్తుందని పేర్కొన్నారు.
అందువల్ల 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు



ఈ అవకాశాన్ని వినియోగించుకొని, విరివిగా పాల్గొని మంచి ఫలితాలు సాధించి స్కాలర్‌షిప్ పొందాలని కోరారు. విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్ విద్యాభివృద్ధికి ఈ పరీక్ష ఎంతో దోహదపడుతుందని వారు ఆకాంక్షించారు.

## గద్వాల్ టౌన్ 2వ వార్డ్ లో గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్న బీ=ఆ పార్టీ నాయకులు

**బాసు హనుమంతు నాయుడు , బి.యస్.కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు**



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈ రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ వార్డ్ లో వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా 2వ వార్డులోని రంజిత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో బాసు హనుమంతు నాయుడు, బి.యస్.కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా గద్వాల పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ విఘ్నేశుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.
అనంతరం 2వ వార్డ్ సభ్యులు బాసు హనుమంతు నాయుడు, బి ఎస్ కేశవ్, కౌన్సిలర్లకు మెమోంట్ ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పులిపాటి వెంకటేష్ టి ఎన్ ఆర్ జగదీష్ సంపూర్ణ నర్సింహాలు గోపాల్,మోహన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తరి కిరణ్ రామకృష్ణ నర్సింహులు మరియు 2వ వార్డ్ పెద్దలు, మహిళలు, వార్డ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 97 శక్తి యాప్ వద్దు అంటు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన



**సెప్టెంబర్ 18 సీ కే న్యూస్ చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోనీ గల పాలిటెక్నిక్ విద్యను హరించే విధంగా తీసుకొచ్చిన జీవో 97ను రద్దు చేయాలని చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ పిలుపుమేరకు పాలిటెక్నిక్ లో జరిగే పరీక్షలను సైతం బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జీవో 97 రద్దు చేసే వరకు ఉద్యమం ఆపేది లేదని విద్యార్థులు పేర్కొన్నారు. కాగా పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసన వద్దకు బయట వ్యక్తులు రాకుండా ఉండేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.



# బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా..
## జియాగూడ నుండి శంషాబాద్‌కు
# తీన్మార్ మల్లన్న అడుగులు

## తెలంగాణలో మొదలైన బీసీ రాజ్యాధికార పోరు..
## రెండో రోజుకు చేరిన మల్లన్న పాదయాత్ర

### 'కేసీఆర్ పట్టించుకోలేదు.. రేవంత్ పరిష్కరించట్లేదు'.. మల్లన్న ముందు జీ హెచ్ ఎం సి కార్మికుల గోడు.!

### జి హెచ్ ఎం సి కార్మికుల శ్రమ దోపిడిపై తీన్మార్ మల్లన్న నిప్పులు.. 'ఆ ఏజెన్సీల అంతు చూస్తా'..!

### జియాగూడ టు శంషాబాద్: హోరెత్తిన తీన్మార్ మల్లన్న 'బీసీ రాజ్యాధికార యాత్ర'



హైదరాబాద్: బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' రెండో రోజు విజయవంతంగా ముగిసింది.శుక్రవారం ఉదయం ఈ పాదయాత్ర జియాగూడ నుంచి ప్రారంభమై శంషాబాద్ లో ముగిసిందిజియాగూడ నుంచి మొదలైన ఈ యాత్ర ఆరాంఘర్, గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్ వరకు కొనసాగింది.రెండో రోజు పాదయాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నతో కలిసి అడుగులు వేస్తూ, ఆయనకు మద్దతుగా నినాదాలు చేస్తూ యాత్రకు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర పొడవునా రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారస్తులను, స్థానిక ప్రజలను మల్లన్న ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం యొక్క ఆవశ్యకతను వారికి వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.







ఈ పాదయాత్రలో భాగంగా జీ హెచ్ ఎం సి కార్మికులు తీన్మార్ మల్లన్నను కలిసి తమ ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ వ్యవస్థల వల్ల తమ శ్రమ దోపిడీకి గురవుతోందని, రాత్రింబగళ్లు కష్టపడుతున్నా పనికి తగిన వేతనం అందడం లేదని మల్లన్న ఎదుట కన్నీరు పెట్టారు. తక్షణమే ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోయారు.కార్మికుల కష్టాలను విన్న తీన్మార్ మల్లన్న వారి పక్షాన నిలబడుతానని,ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయించే పూచి తనదని వారికి పూర్తి భరోసా ఇచ్చారు.

మీ శ్రమను దోచుకుంటున్న ఏజెన్సీ వ్యవస్థ రద్దు అయ్యే వరకు మీ తరఫున నేను పోరాడుతాను, మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని మల్లన్న కార్మికులకు హామీ ఇచ్చారు.

అలాగే మూడో రోజు ఉదయం 8:00 గంటలకు శంషాబాద్ నుండి బయలుదేరి పాలమాకుల, తిమ్మాపూర్ మీదుగా యాత్ర సాగనుంది.కొత్తూరు, నందిగామ మండల ప్రధాన కూడళ్లలో బహిరంగ కార్నర్ మీటింగ్స్ ఉండనున్నాయి.శనివారం రాత్రికి నందిగామలోనే మల్లన్న బస చేయనున్నారు